# శ్రీకాళహస్తి: హాస్టళ్లలో తీరని నీటి సమస్య.!

**శ్రీకాళహస్తి పెన్ పవర్, 28**

శ్రీకాళహస్తిలోని హాస్టళ్లలో అరకొర వసతులతో ఇబ్బందులకు గురవుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. గతంలో అనేక ఇబ్బందులకు గురయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కొంతమేర వసతులు మెరుగుపరిచినా ఇంకా తాగునీటి సమస్య, కాంపౌండ్ వాల్, డ్రైనేజీ వ్యవస్థ తదితర సమస్యలు వేధిస్తున్నాయన్నారు. అధికారులు స్పందించి వాటిని ఏర్పాటు చేయాలని కోరారు.




పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

## ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**శ్రీ కాళహస్తి పెన్ పవర్ , జులై 28**

మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా శ్రీకాళహస్తిలోని చిల్డ్రన్ హోమ్స్ (బాల సదానందం) నందు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం పేర్కొంది. కుక్-2, హెల్పర్-2, హౌస్ కీపర్ -1, ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ -1, యోగా టీచర్ -1 మొత్తం 7 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. కేవలం మహిళలే అర్హులు. ఇతర వివరాలకు వెబ్ సైట్ చూడగలరు. చివరి తేదీ జూలై 31.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



**కావలి: పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 28**

ముసునూరు జాతీయ రహదారి చెంచుగాని పాలెం క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. కావలి రూరల్ పోలీసుల వివరాల మేరకు కావలి మండల పరిధిలోని ముసునూరు అరుంధతి వాడకు చెందిన పోతిపోక రవి, తండ్రి లేట్ వెంకయ్య (38) సం,, అను అతను బిటెక్ చదివి ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నట్లు ఆదివారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో గౌరవరం గ్రామంలో ఉన్న రవి అక్క అయినా బుజ్జమ్మ తనకు వాంతులు, విరోచనాలు, అవుతున్నాయని టాబ్లెట్లు మరియు టెంకాయ నీళ్లు తెమ్మని చెప్పగా మృతుడు మోటార్ సైకిల్ పై గౌరవం గ్రామం నకు పోతుండగా మార్గ మధ్యలో చెంచుగాని పాలెం క్రాస్ రోడ్డు వద్ద %శ్రీఉ -01- ఔ% -7333 నెంబర్ గల ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీ కొనడంతో రవి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య స్వాతి రిపోర్ట్ మేరకు కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునఃప్రారంభించాలి

### రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దే మద్దిలేటి, కడప కార్యదర్శి లింగన్న

**కడప పెన్ పవర్ జులై 28**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలని పోస్ట్ కార్డ్ లు పంపించడం జరిగింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేయాలని. నిర్మాణ సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలని రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ ఉద్దె. మద్దిలేటి. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న డిమాండ్ చేశారు. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, భవన నిర్మాణ కార్మిక సమస్యలను పరిష్కరించాలని పోస్ట్ కార్డ్ ద్వారా పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ ఉద్దె. మద్దిలేటి. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న. మాట్లాడుతూ. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో జీవితాలు గడుపుతున్నారు. పని భద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేక దుర్భరమైన జీవితాలు సాగిస్తున్నారు. కేంద్ర కార్మిక సంఘాలు అయిదు దశాబ్దాలు సుధీర్ఘ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ను తెచ్చింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు మల్లికార్జున, ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర నాయకులు నరసింహులు, భాషా, బుజ్జి, మస్తాన్, బ్రహ్మయ్య, మహేష్ ,నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.




# వెలుగు కార్యాలయంలో ఈ.సి.లతో సమావేశం

## 30 గ్రామ సంఘాల నుండి పాల్గొన్న అధ్యక్షురాళ్ళు.

**కావలి: పెన్ పవర్ - (ఆర్సీ ఇంచార్జ్ ) జులై 28**

పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఎం, ఎం,ఎస్ అధ్యక్షురాలు థెరిసా ఆధ్వర్యంలో ఏ.పి.ఎం. పి.వి. కృష్ణారావు పర్యవేక్షణలో ఈ. సి. లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.పి.ఎం. మాట్లాడుతూ ప్రభుత్వం వారు చేసిన కొత్త జి.ఓ ప్రకారం అన్ని డిపార్ట్మెంట్ల లో అమలులో ఉన్న స్కీములు, సంక్షేమ పథకాలను ఆయా విభాగాల సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ స్వయం సహాయక సంఘాల మహిళలు మరింత చేరువ చేసి అన్ని స్కీములను విజయవంతంగా ఎక్కువ బెనిఫిషరీస్ లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చెప్పడం జరిగినదని అన్నారు. ముఖ్యమంత్రి మరియు మన శాసనసభ్యుల ఆదేశాల మేరకు స్వయం సహాయ సంఘాలకి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించే దిశగా మరింత ఎక్కువ సమన్వయంతో పని చేయాలని, హార్టికల్చర్, అగ్రికల్చర్, వెటర్నరీ అండ్ ఫిషరీస్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో వారి ద్వారా అమలు చేస్తున్నటు వంటి స్కీములన్నింటినీ వినియోగించుకునే విధంగా సభ్యులకి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా పి.యం. ఏఫ్,యం, ఈ. కి సంబంధించి దాదాపు ఐదు యూనిట్లు మనం మండల సమైక్య ద్వారా మొబిలైజేషన్ చేయడం అదేవిధంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా



ప్రతి ఇల్లు ప్రతి గ్రామం తద్వారా మన మండలం ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దే దిశగా స్వయం సహాయక సంఘాల పాత్ర కూడా ఉండాలని గ్రామ ఐక్య సంఘాల అధ్యక్షులు అందరు సమావేశంలో చర్చించడం జరిగింది. అదేవిధంగా స్త్రీనిధి ,సిఐఎఫ్, బ్యాంకు లింకేజీ ప్రసుతం ఉన్న రికవరీ శాతం 95% నుంచి 100% దిశగా ప్రయత్నం చేయడం అందులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తీర్మానించడం జరిగింది. ఈ సమావేశంలో సంఘాల, గ్రామ సంఘాల బలోపేతానికి అవసరమైన సంస్థాగత నిర్మాణాన్ని , అధ్యక్షురాలు యొక్క విధులు



బాధ్యతలు ఒక క్రమ పద్ధతి లో ఎలా నిర్వహించుకోవాలి సమావేశానికి హాజరైన అందరికీ అర్థం అయ్యే రీతిలో చర్చించడం జరిగింది. ఆర్థిక మరియు ఆర్థికేతర అంశాలను ప్రభుత్వ పథకాల గురించి విపులంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో సిబ్బంది స్త్రీ నిధి మేనేజర్ డి. రాజు, సి. సి. లు ఎస్.కె. రసూల్, బివి ప్రసాద్ బాబు, ఎస్.శివయ్య , ఎస్. చిరంజీవి, ఎన్ మాల్యాద్రి, అకౌంటెంట్.ఎస్. నిర్మలాదేవి, తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్యే కాకర్ల పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు...

## జలదంకి మండల టిడిపి నేతలు హెచ్చరికలు..




**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై28**


ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని వారికి తగిన బుద్ధి చెప్పి తీరుతామని జలదంకి మండల టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు జయచంద్ర రెడ్డి, టిడిపి ఉదయగిరి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు పూనూరు భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కరియావుల అప్పల నాయుడు హెచ్చరించారు.సోమవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మండలంలోని టిడిపి నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు . అనంతరం వారు మాట్లాడుతూ జలదంకి మండలంలోని గట్టుపల్లి రెవెన్యూ పరిధిలో 98 ఎకరాల మామిడి తోపును సదాశివరావు,తలసిల నరసింహారావు అనే వ్యక్తులు కొన్నారని తెలిపారు. అయితే దానిలో 88 ఎకరాలు సదాశివరావు అనే వ్యక్తిది కాగా 8 ఎకరాల 96 సెంట్లు తలసిల నరసింహారావు పేరు మీద ఉన్నట్లు తెలిపారు. అయితే 30 ఎకారాలు తలసిల నరసింహారావు కు అగ్రిమెంట్ రాసి ఉంది అంటూ వారి ఇద్దరి మధ్య భూ వివాదం తలెత్తిందిని ఆ ఇరువురు ఓ యూట్యూబ్ చానల్ కు ఇంటర్వ్యూలలో చెప్పుకున్నట్లు తెలిసిందన్నారు. అయితే ఆ తోటలో కాపును ఎమ్మెల్యే కాకర్ల కోయించుకున్నారని సదాశివరావు నిందారోపణలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నారై గా సెటిల్ అయ్యి ప్రజాసేవ చేయటం కోసం కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించారన్నారు. ఆయన కష్టపడి సంపాదించిన డబ్బును పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుంటే మామిడి తోటలో పండ్లు కోయించాల్సిన దుస్థితి ఆయనది కాదని స్థాయిని మరచి మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని పెర్కొన్నారు. మామిడి తోటలో భూ వివాదం ఉంటే అది మీరు మీరు తేల్చుకోవాలని అలా కాకుండా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకొనేది లేదని మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సదాశివరావుకు వెనుక కొందరు వైసీపీ నేతలు ఉండి మాట్లాడిస్తున్నారని వారికి కూడా బుద్ధి చెప్పి తీరుతామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, ఉన్నం రవి, జాజుల శివరామయ్య, కంచర్ల వినోద నాయుడు, బడే వెంకటేశ్వర్లు రెడ్డి, శెట్టిపల్లి శ్రీనివాసులు, గునుపాటి బాబుల్ రెడ్డి, మరికొంతమంది సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ప్రజా పోరాటాలు ఆపలేరు

## జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య.

**కావలి : పెన్ పవర్ -(ఆర్సీ ఇంచార్జ్) జులై 28**

ఉలవపాడు మండలం కరేడు గ్రామాల రైతులు మా భూములు ఇండోస్పోల్ కంపెనీకి ఇవ్వమని సుమారు నెల రోజుల నుండి పోరాటం చేస్తున్నారని రైతులు భూములు ఇవ్వమని చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలు ఉపయోగించి బలవంతంగా భూములు తీసుకోవాలని చూడడం చాలా దుర్మార్గమైన విషయమని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య అన్నారు. కరేడు చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని ఈ గ్రామాలలో ఎక్కువ మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని భూములు కోల్పోతే అక్కడ పేదలు జీవన ఉపాధి దెబ్బతింటుందని అన్నారు. రామకృష్ణాపురంలో గిరిజన మహిళల మధ్య వచ్చిన చిన్న తగాదాను ఆసరాగా తీసుకొని తెలుగుదేశం పార్టీ నాయకుల అండతో ముగ్గురు గిరిజన మహిళలపై అక్రమంగా కేసు పెట్టి రిమాండ్ కి పంపడం భూ పోరాటాలకు అండగా నిలిచిన జివి.బి కుమార్ ను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజలందరికీ మంచి పరిపాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం రైతుల పచ్చటి పొలాలను ఇండోసోల్ కంపెనీకి వేల ఎకరాల భూమిని కట్టబెట్టి అక్కడ రైతులను వ్యవసాయ కూలీలను ఇబ్బందులు పెట్టాలని చూడడం ఎంతవరకు



సమంజసం అని ప్రశ్నించారు. ప్రజలు భూములు ఇవ్వము అంటే నిర్బంధాలను ఉపయోగించడం ఎంతవరకు న్యాయమన్నారు. కరేడు రైతులు చేస్తున్న పోరాటం న్యాయమైందని రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలను ఉపయోగించి బెదిరించి రైతుల దగ్గర భూములు తీసుకోవాలని చూడడం మానుకోవాలని అక్రమ పోలీసు నిర్బంధాలను కేసులను ఆపాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 260 అర్జీలు

### జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్






**తిరుపతి, పెన్ పవర్ జూలై 28**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, వైద్య ఆరోగ్య శాఖ వారిచే వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం, సూదుర ప్రాంతాల నుండి వచ్చు వారికి టి, కాఫీ ఏర్పాటు చేసి వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజిఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మా%ళి%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదు చేసి అర్జీదారులకు రసీదులు అందించారు. మొత్తం 260 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు

## ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు

## అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి లో ఇంటింటి ప్రచారం -హాజరైన ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ







**అల్లూరు: పెన్ పవర్ -జులై 28**

నిత్యం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండలం ఇందూపూరు, పురిణి గ్రామాల్లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తో కలిసి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఇందూపూరు గ్రామంలో రూ. 25.90 లక్షల నిధులతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్లు, రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. అలాగే పురిణి గ్రామంలో రూ. 14.50 లక్షలతో నిర్మించినఅంతర్గత సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కావలి నియోజకవర్గం నుండి ముఖ్యంగా అల్లూరు మండలంతో అనుబంధంగా లోక్ సభలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ లో బీద మస్తాన్ రావు, శాసనసభ లో ఎమ్మెల్యే గా తాను, శాసనమండలి లో బీద రవిచంద్ర ఉన్నారని, అందరం కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోనడుపుతామని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య ఉన్నా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్సీ రవిచంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే తొలి అడుగు కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబటి రాజేంద్ర, నాయకులు రేబాల శంకర్ రెడ్డి, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, హరికృష్ణ, సామంతుల కిరణ్ రెడ్డి, ఇందూపూరు గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కాలనీ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య







**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జులై 28**

శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం గురవరాజు ఎస్టి కాలనీ ను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య అక్కడ గిరిజనలు (యానాదులు)65 కుటుంబాల నివాసం ఉంటున్నాయి వాళ్లు అక్కడ గిరిజనలు సిసి రోడ్లు వీధిలైట్లు ఇంటి పట్టాలు స్మశానానికి దారి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు మాకు తక్షణమే కావాలని వాళ్లు చెప్పడం, అర్జీ ఇవ్వడం జరిగినది . దీన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసనసభ్యులు బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకొని పోయి మీకు తక్షణమే సహాయం చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగినది.

## కాణిపాకం వరసిద్ధి వినాయకునికి 1,111 లీటర్లతో పాలాభిషేకం


**చిత్తూరు,పెన్ పవర్, జులై 28**

చిత్తూరు జిల్లాని ప్రముఖ పుణ్యక్షేత్రం కాణిపాకం స్వయంభు శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయానికి 1000 సంవత్సరాల చరిత్ర ఉంది. ఇప్పటివరకు వినాయక స్వామి వారి ఆలయంలోని మూలవిరాట్టుకు 1,111 లీటర్ల పాలతో అభిషేకం చేసిన భక్తులు ఎవరూ లేకపోవడంతో మొట్టమొదటిసారి 1000 సంవత్సరాల చరిత్ర కలిగిన వినాయక స్వామి వారి ఆలయానికి బెంగళూరుకు చెందిన దన్వీర్ గణపతి ఫియోల్స్ వ్యాపారవేత్త కోరమంగుల లోని అనిల్ కుమార్ సోమవారం 1,111 లీటర్లతో పాలాభిషేకానికి పాలు అందించారు. ఈ పాలాభిషేకానికి వ్యాపారవేత్త అనిల్ కుమార్ కుటుంబ సమేతంగా ఆలయ నిబంధనల ప్రకారం పాలాభిషేకం టికెట్లు తీసుకొని ఆలయంలోని మూలవిరాట్ అభిషేకం లో పాల్గొని మొక్కు తీర్చుకున్నారు.



# అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాతో సిబ్బంది ఆకాశమార్గాన బీట్





**తిరుపతి/పెన్ పవర్/జులై 28**

జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., గారి ఆదేశాలతో అలిపిరి పోలీసు స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాతో సిబ్బంది ఆకాశమార్గాన బీట్ నిర్వహించమైనది. జ ఇస్కాన్ టెంపుల్, జీవకోన, అలిపిరి లింక్ బస్టాండ్ ,గ్రాండ్ వరల్డ్ తోపాటు మర్రిచెన్నారెడ్డి కాలనీలో డ్రోన్ కెమెరాతో ఆకాశమార్గాన పహరా కాయడమైనది. ప్రధానంగా పాడుబడ్డ బంగ్లాలు, పాడుబడ్డ నివాసాలు, జనవాసాలు తిరగలేని ప్రదేశాలలో డ్రోన్ కెమెరా తో బీట్ నిర్వహిస్తున్న సమయంలో మర్రి చెన్నారెడ్డి కాలనీలోని స్మశాన వాటికలో ఏడుగురు యువకులు కూర్చుని మద్యం సేవిస్తున్నట్లు డ్రోన్ కెమెరా గుర్తించడం జరిగినది. దీంతో వెంటనే స్పందించిన డ్రోన్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు స్మశాన వాటిక లోకి వెళ్లడమైనది. ఆకాశమార్గంలో డోన్ కెమెరాను చూసిన వెంటనే మద్యం సేవిస్తున్న ఏడుగురు యువకులు బిల్డింగ్ పై భాగంలో దాక్కునేందుకు ప్రయత్నించారు. దీంతో డ్రోన్ కెమెరా వారిని వెంబడించి వాళ్ళ దాక్కున్న ప్రదేశాన్ని కూడా గుర్తించడం జరిగింది. ఏడుగురు యువకులను డ్రోన్ కెమెరా సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది అక్కడే కౌన్సిలింగ్ ఇచ్చి అలిపిరి పోలీసు వారికి అప్పగించడం జరిగినది. బహిరంగ ప్రదేశాలలో, రైల్వే ట్రాక్లు సమీపంలో, పాడుకోట బంగ్లా, పాడుకోట నివాసాల మధ్యలో మద్యం సేవించవద్దని అసంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ఎన్నిసార్లు చెప్పినా మార్పు రావకపోవడంతో వాళ్ళ మీద కేసులు నమోదు చేయడం జరిగినది. అంతేకాకుండా యువకులు తల్లిదండ్రులను కూడా పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. తమ బిడ్డలు ఎక్కడ ఉంటున్నారో గమనించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంటుందని తెలియజేయడం జరిగినది. సమయం దాటిన తర్వాత అది ఉదయం కాని, సాయంత్రం కాని, అర్ధరాత్రి కాని మీరు గ్రహించి వెంటనే మీ బిడ్డలకు ఫోన్ ద్వారా వారు ఎక్కడున్నారు అనేది సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం తల్లిదండ్రుల మీద ఉందన్నారు. కొంతవరకు తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా ఉండటం వల్లనే తమ బిడ్డలు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలియజేశారు. మీరు స్పందించి తమ బిడ్డలు ఎప్పుడు ఎక్కడ ఉంటున్నారో అనే దానిపై ఆరాతీసి ఉంటే స్మశానంలో మద్యం సేవించేందుకు ప్రయత్నించ్చరని తల్లిదండ్రులు తెలియజేశారు. మరోసారి ఇలాంటి ఘటనకు పాల్పడితే పోలీస్ శాఖ చాలా సీరియస్ గా వ్యవహరిస్తుందన్నారు.

# సీజనల్ వ్యాధులను కట్టడం చేయడానికి చర్యలు చేపట్టండి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,పెన్ పవర్, జులై 28:**

జిల్లాలో మలేరియా డెంగు వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తి కట్టడికి వైద్యఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం జిల్లాలో కీటక జనిత వ్యాధుల నిర్మూలనపై ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు,జడ్పీ సీఈవో,ఆరోగ్యశాఖ, సంక్షేమశాఖ,పంచాయతీరాజ్ ఇతర సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2025 సంవత్సరంలో ఇప్పటివరకు అధికారికంగా కొన్ని డెంగ్యూ కేసులు నమోదు కావడం జరిగిందని, ఈ సంఖ్య మరింత పెరిగే ఆకాశం ఉందని,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు వ్యాధి కట్టడికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే అమలు చేయాలని, ఇందులో భాగంగా మురుగునీరు తొలగించడం,తాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడంతో పాటు,జనావాసాలు అధికంగా ఉన్న ప్రదేశాలు,వ్యాధులు ప్రబలే ప్రదేశాలలో వ్యాధి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలో చేరే వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామాలలో ఏఎన్ఎం లు,ఆశాలు,ఎస్ హెచ్ జీ కు, పంచాయతీ సెక్రెటరీ లతో ఒక కమిటీ ఏర్పాటు చేసి పారిశుధ్య కార్యక్రమాలు, అవగాహన చర్యలు చేపట్టాలన్నారు. సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సంక్షేమ హాస్టల్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎం పి డి ఓ లు,మున్సిపల్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి వ్యాధుల నిర్మూలన కు చేపట్టిన చర్యలను నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. మేజర్ పంచాయతీ లలో,కనెక్టింగ్ రోడ్ ల వద్ద చెత్త నిల్వలను గమనించి,ప్రజాప్రతినిధుల సహాయం తో చెత్తను తొలగించాలని ఎం పి డి ఓ లను ఆదేశించారు. త్రాగునీటి ట్యాంక్ లను క్లోరినేషన్ చేసి శుద్ధి చేయాలని, డ్రైనేజ్ ల వద్ద పూడికలు తీయాలను, మురుగునీటి నిల్వలను తొలగించాలని, బహిరంగ మలమూత్ర విసర్జన జరగకుండా చూడాలని ఆదేశించారు. వ్యాధులు అధికంగా ప్రబలే ప్రాంతాలను గుర్తించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గత రెండు నెలల్లో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను సమర్పించాలని డి సి హెచ్ ఎస్ ను ఆదేశించారు. చివరగా ఈనెల జాతీయ డెంగ్యూ నివారణ మాసం సందర్భంగా కలెక్టర్ గారు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డిటి సుధారాణి, జిల్లా మలేరియా అధికారి శ్రీ వేణుగోపాల్,పంచాయతీ రాజ్ శాఖ అధికారి, స్త్రీశిశు సంక్షేమ శాఖ అధికారి,జిల్లా పరిషత్ శాఖ అధికారి, నీటిపారుదల శాఖ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి, ఎంపీడీవోలు, వి కోట ఎం.ఆర్.ఓ లు మరియు వివిధ సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## శిలాఫలకాలు కూల్చే సంస్కృతి మీదే మధన్నా!

**శ్రీకాళహస్తి - పెన్ పవర్, జులై 28**



గత 3 రోజులుగా శ్రీకాళహస్తిలో వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ధ్వంసం చేసేస్తున్నారంటూ లేనిపోని డ్రామాలు చేస్తోన్న మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గారిని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడవలసిందిగా కోరిన తెలుగుదేశం పార్టీ నాయకుడు జయప్రకాష్. శిలాఫలకాలు కూల్చే సంస్కృతి వైకాపా పార్టీది అని.. గెలిచిన వెంటనే జగన్ రెడ్డి ప్రజావేదిక కూల్చి పరిపాలన మొదలుపెడితే, ఇక్కడ శ్రీకాళహస్తిలో గోపాలన్న చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకాలకాలు కూల్చిన ఘనత ఇక్కడి వైకాపా నాయకులకే చెల్లిందని ఈ సందర్భంగా తెలియజేశారు. విమర్శలు చేయడానికి ఏమీ దొరకక ఇలా శిలాఫలకాలను అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలని జయప్రకాష్ తెలియజేశారు.

## చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్

### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జులై 28**

చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు చెన్నై బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నిక్ సి ఈ ఓ జి. నాగభూషణం సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల అభివృద్ధి పి4 తోనే సాధ్యమవుతుంది

### మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



**పలమనేరు,పెన్ పవర్, జులై 28**

పేదకుటుంబాల అభివృద్ధి పి4 తోనే సాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్ఠాత్మకముగా చేపట్టిన పి4(ప్రభుత్వ, ప్రైవేటు,ప్రజల భాగస్వామ్యం) మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యములో కిరాణా దుకాణదారులు మరియు మర్చెంట్ అసోసియేషన్ సభ్యులతో పురపాలక సంఘకార్యాలయము నందు సమావేశము నిర్వహించారు. బంగారు కుటుంబాలను (బిపిఎల్)మార్గదర్శ కుటుంబాలు(ఉన్నతక)తో అనుసంధానం చేయడం బంగారు కుటుంబాల ఉన్నతికి మార్గదర్శ కుటుంబాలు ప్రతి ఇంటి అభివృద్ధి సాధ్యమౌతుందని ఆయన అన్నారు. ఇందులో కొందరు వర్తకులు,మెడికల్ అసోసియేషన్ సభ్యులు కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవడంపై ఆసక్తి చూపారని ఆయన అన్నారు. అలాగే వ్యాపారస్తులు 120 మైక్రాన్ల కన్నా తక్కువ మందము ఉన్న సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేదము అమలులో ఉన్నదని దానికి అందరూ సహకరించాలని,అందరరూ విధిగా తడిచెత్త పొడిచెత్త వేరు చేసి పురపాలక సంఘ కార్మికులకు అందజేయాలని ఆయన కోరారు. ఇందులో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు,మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,అసిస్టెంట్ ఇంజినీర్ స్నేహప్రియ, టి.పి.ఎస్ ఇందిర,మెప్మా బాబా మరియు సిబ్బంది,వార్డు సచివాలయ సిబ్బంది,పలమనేరు వర్తకులు,మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో అధ్యక్షులు వెంకటముని రెడ్డికి సన్మానం

**పలమనేరు,పెన్ పవర్, జులై 28,**

రూరల్ పరిధిలోని మొరం పంచాయతీ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటముని రెడ్డిని మండల సింగిల్ విండో అధ్యక్షునిగా నియమించిన సంగతి పాఠకులకు తెలిసిందే. కాగా సోమవారం పలమనేరు అభివృద్ధి అధికారి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనను అధికారులు, నాయకులు దుశ్శాలువ కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ ఇన్బనాథన్,జడ్పీటిసి మల్లికా రంగనాథం, ఎంపీపీ రోజా,మండల ఎంపీటీసీ,సర్పంచ్లు మునస్వామి,భవానీ నక్షత్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం -మంత్రి కందుల దుర్గేష్







**తిరుమల: పెన్ పవర్ జులై 28.**

తిరుపతి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని, రాబోయే రోజుల్లో తిరుపతి పరిసర క్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. సోమవారం తెల్లవారుఝామున తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుటుంబంతో కలిసి వైకుంఠ శ్రీనివాసుడి దివ్య దర్శనం చేసుకోవడం అనిర్వచనీయమైన అనుభూతి కలిగించిందని, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు బాగుండాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని స్వామిని ప్రార్థించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. తిరుమల శ్రీవారి దర్శనానంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో పర్యాటక అభివృద్ధి కోసం ఆగస్టు 7,8 తేదీల్లో తిరుపతిలో నిర్వహించే సమావేశంలో జిల్లాలోని అధికార యంత్రాంగం, పర్యాటక, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొంటారని తెలిపారు. తిరుపతి జిల్లాలోని వివిధ క్షేత్రాలు, పర్యాటక ప్రదేశాలన్నింటిని కలిసి టూరిజం సర్క్యూట్ గా ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ శాస్కి పథకం క్రింద మంజూరైన గండికోట పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధి పనులకు ఆగస్టు 1వ తేదీన సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన చేయించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. టూరిజం రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పాలసీ ప్రకటనతో తిరుపతి, వైజాగ్ ప్రాంతాల్లో పీపీపీ విధానంలో ఫైవ్ స్టార్ హోటల్లు నెలకొల్పేందుకు పలువురు ఇన్వెస్టర్లు ముందుకొస్తున్నారన్నారు.వాటి ఏర్పాటుకు తాము కృషి చేస్తున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలోని సుదీర్ఘ సముద్రతీరంలో వాటర్ స్పోర్ట్స్, బీచ్ రిసార్ట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.వైజాగ్-చెన్నై మధ్య క్రూజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు.సీ ప్లేన్ ను పూర్తిస్థాయిలో తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రజానీకానికి ఉపయోగపడేలా రిషికొండ ప్యాలెస్ ను తీర్చిదిద్దుతామన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృతంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పర్యాటకరంగానికి పూర్తిగా తిలోదకాలిస్తే కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందన్నారు. అంతకుముందు తిరుమల చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు పర్యాటక శాఖ అధికారులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ఇన్ చార్జ డా.పసుపులేటి హరిప్రసాద్, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ దేవర మనోహర్, పుంగనూరు నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ సిరివెల్లు చిన రాయల్ తదితరులు ఘనస్వాగతం పలికారు.

# తిరుమలలో శ్రీ ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర







**తిరుమల పెన్ పవర్ జులై 28**

తిరుమలలో సోమవారం శ్రీ ఆండాళ్ తిరువడిపురం శాత్తుమొర జరిగింది. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు పురుశైవారితోటకు వేంచేపు చేశారు. అక్కడ నివేదనల అనంతరం స్వామి, అమ్మవార్లు బయల్దేరి పొగడ చెట్టు వద్దకు రాగానే హారతి ఇచ్చారు. శేషహారతి, పుష్ప మాల, శ్రీ శఠారి పొగడ చెట్టునకు సమర్పించారు. శ్రీ శఠారికి అభిషేకం అనంతరం తిరిగి తిరుచ్చిపై ఉంచారు. అక్కడినుంచి స్వామి, అమ్మవార్లు తిరిగి ఆలయ మాడ వీధుల గుండా ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పేష్కార్ శ్రీ రామ కృష్ణ, పారు పత్తేదార్ శ్రీ హిమంత గిరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయంలో పి 4 కార్యక్రమం







**చిత్తూరు, పెన్ పవర్ జూలై 28**


పి 4 పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు, వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలో పి-4 కార్యక్రమం కు సంబంధించి స్థానిక సచివాలయంలో పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో, వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయి, సమాజంలో సమానత్వం నెలకుంటుంది. ప్రతి ఒక్కరూ వెల్తీ, హెల్దీ, హ్యాపీ చిత్తూరు పౌరులుగా జీవించగలుగుతారు. ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి సహాయం చేయాలన్నారు. సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసి, ఈ పథకం పూర్తిగా వాలంటరీ, అంటే స్వచ్ఛందమే, ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు. మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగం కావాలని తెలిపారు. అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్‌గా మాత్రమే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ డిఈఓ, ఎంపీడీవోలు తాసిల్దారులు మరియు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు స్కిట్ కళాశాలకు కౌన్సిలింగ్ లో చోటు

### పట్టుబట్టి సాధించిన బొజ్జల -నారా లోకేష్ చొరవతో జే ఎన్ టీయూ లోకి

### ఎంసెట్ సెకండ్ కౌన్సిలింగ్ లో కళాశాలలో సీట్లకు అవకాశం




**శ్రీ కాళహస్తి పెన్ పవర్, జూలై 28**

ఆడిన మాట తప్పకుండా... ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో చేతులు ఎత్తకుండా మాట ఇస్తే చేసి చూపిస్తా అంటూ బొజ్జల సుధీర్ రెడ్డి నిరూపించు కొన్నాడు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని చేసి మరీ చూపించాడు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మానస పుత్రిక అయిన శ్రీకాళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలకు ఎట్టకేలకు మళ్లీ మంచి రోజులు వచ్చాయి. ఎన్నికల హామీలో భాగంగా మూతబడిన ఈ కళాశాలను స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో గట్టిగా పోరాడి ప్రారంభానికి చర్యలు తీసుకున్నారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఈ కళాశాల అత్యంత అధ్వానసీదుకు స్థితికి చేరుకుంది. ఆ ప్రభుత్వ హయాంలోనే మూతబడింది. ఇందులో పనిచేస్తున్న వందలాదిమంది ఉద్యోగులు రోడ్డున పడ్డారు. దీన్ని నిలబెట్టాలంటూ ఎంత మొత్తుకొన్నా నాటి ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు. ఇక అప్పటి నాయకుడు దీన్ని ప్రైవేటు వ్యక్తులకు అంట కట్టేందుకు ఎంతో గాను ప్రయత్నించారు. అయితే అయితే ఉద్యోగస్తులు కోర్టుకెళ్లడం 10 సంవత్సరాలతో సాధ్యం కాలేదు కానీ ఇంతలోనే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. భవనాల్లో ఉన్న విలువైన వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. కోట్ల రూపాయలు విలువచేసే పరికరాలు కంప్యూటర్లు దెబ్బతిన్నాయి. వైకాపా ప్రభుత్వం ఎన్నికల్లో ఓటమితో కూటమి అభ్యర్థిగా నిలబడ్డ బొజ్జల సుధీర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించాడు. తాను గెలిస్తే కళాశాలను తిరిగి ప్రారంభిస్తానంటూ వాగ్దానం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం అనుకున్న విధంగా ఈ ఏడాది నుంచి ఇంజనీరింగ్ కళాశాలను పునః ప్రారంభం చేశారు. ఎంసెట్ ద్వితీయ కౌన్సిలింగ్ లో ఈ కళాశాలకు అవకాశం కల్పించారు అనుకున్న ప్రకారం, సియస్ఇ, ఇసిఇ, ఈఈఈ, సివిల్ %ఇ% మెకానికల్ ఇంజనీరింగ్ జూనియర్ ఇంజనీరింగ్ కోర్సులు ఈ సంవత్సరం ప్రారంభించబడనున్నాయి.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి






**జమ్మలమడుగు, పెన్ పవర్ జూలై 28**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఇ% జమ్మల మడుగు శాసన సభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన.. జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిఎల్పిఓ ను మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ విప్ మరియు జమ్మల మడుగు శాసన సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేయుటకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో.. జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు సాయి శ్రీ, చంద్రమోహన్,చిన్నయ్య, మెప్మా,డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, ఎస్డీసీ లు వెంకటపతి, రంగస్వామి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

### 150 కోట్ల రూపాయలు సబ్సిడీ మామిడి రైతులకు ప్రభుత్వం అందజేస్తుంది

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




**చిత్తూరు,పెన్ పవర్, జులై 28:**

పారదర్శకంగా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని ప్రత్యేక సమావేశం మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, ఉద్యాన శాఖ డిడి మధుసూదన్, అగ్రికల్చర్, ఉద్యానవన, సెరికల్చర్, మండల స్థాయి అధికారులతో మామిడి పంటను వివిధ ఫ్యాక్టరీలకి తరలించిన రైతులు జాబితా సమగ్ర సర్వేపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నివేదికపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన మామిడికి రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న రూ.4.00 సబ్సిడీ మొత్తం రూ.150 కోట్లు రైతులు ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.తోతాపురి మామిడి రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న సబ్సిడీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందని తెలిపారు.జూన్ నెల వరకు సేకరించిన మామిడికి సంబంధించి సబ్సిడీ జూలై నెలలో, అలాగే జూలై నెలలో సేకరిస్తున్న మామిడికి సంబంధించి సబ్సిడీ ఆగస్టు నెలలో రైతులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఆగస్టు ఒకటో తేదీ లోపు అన్ని రికార్డులు నమోదు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు,రైతుల బ్యాంకుల ఖాతాలకు సంబంధించి బ్యాంక్ వివరాలు, ఐఎఫ్ ఎస్ సి కోడ్ మరియు ఈ క్రాప్ పంటలను పరిశీలించాలని తెలిపారు.ఇతర రాష్ట్రాలకు తరలించిన మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర అందజేస్తుందని తెలిపారు.అటువంటి నివేదికలు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సర్వే ప్రక్రియ జాగ్రత్తగా అంశాలను దృష్టిలో పెట్టుకొని, రైతుకు ఈక్రాపింగ్ జరిగిందా లేదా పరిశీలించాలి, ఆధార్ కార్డు అనుసంధానం అయ్యిందా లేదా పరిశీలించాలి, వేపగుంట, కార్వేటినగరం నింద్ర, పులిచెర్ల మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్షించారు, పూతలపట్టు, పుంగనూరు, నియోజకవర్గాలకు సంబంధించిన మామిడి పంటను ఫ్యాక్టరీలకు తరలించిన రైతులు జాబితా సమగ్ర వివరాలను పొందుపరచాలని తెలిపారు.వ్యవసాయ, ఉద్యానవన,సెరికల్చర్ అధికారులు ఈ సర్వే ప్రక్రియలు పాల్గొనాలని ఆదేశించారు.2.25 లక్షల మెట్రిక్ టన్నులతో కూడిన 28370 రైతుల డేటా మండల స్థాయి బృందాలకు పంపిణీ చేయబడిందని,ఆర్ ఎస్ కె స్థాయిలో రైతుల వివరాలను ఆర్ ఎస్ కె ఇన్‌చార్జులు మరియు విఆర్వోలు కలిసి పరిశీలించాలని, పరిశీలన అనంతరం మండల వారీగా రైతుల జాబితాను తయారు చేసి,ఎమ్ఏఓ,హెచ్ఓ,తహసీల్దార్ సంతకాలతో ధృవీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ టూరిజం శాఖకు ప్రతిష్టాత్మక అవార్డు

**తిరుపతి పెన్ పవర్ జులై 28**

పర్యాటక రంగానికి ప్రాధాన్యం ఇస్తున్న ఏపీలోని కూటమి సర్కారుకు కీలక అవార్డు దక్కింది. 10వ ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డు(ఐటీసీటీఏ) సంస్థ ఏపీలో చేపడుతున్న పర్యాటక ప్రాజెక్టులు..ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నిశితంగా పరిశీలించి.. 'ఎమర్జింగ్ కోస్టల్ అండ్ హెరిటేజ్ అవార్డు'ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రకటించింది. ఈ నెల 26 (శనివారం)న ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్(ఏపీటీడీసీ) మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ అధికారి ఆమ్రపాలి కాటకు అందించనుంది. ఈ విషయాన్ని ఆమపాలి ఆమ్రపాలి కాటకు అందించనుంది. ఈ విషయాన్ని ఆమ్రపాలి ఎక్స్లో పోస్టు చేశారు.

**ఎలా దక్కింది?**

దేశంలోనే అత్యంత సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న 2వ రాష్ట్రంగా ఏపీ ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తీర ప్రాంతాన్ని వినియోగించుకుని.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు సర్కారు నడుంబిగించింది. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేసింది. 'అఖండ గోదావరి' ప్రాజెక్టు ద్వారా.. రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో ముందుకు తీసుకువెళ్లాలని నిర్ణయించింది. అదే సమయంలో సీఎం చంద్రబాబు పర్యాటక శాఖకు 'పరిశ్రమ' హోదా కూడా కల్పించారు. తద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగం ద్వారా.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలతో పాటు.. ఆదాయం కూడా పెరుగుతుందని అంచనా వేశారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పర్యాటక రంగానికి ప్రత్యేక గుర్తింపు




తెచ్చేందుకు తన వంతు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే వినూత్న విధానాలు, కొత్త పాలసీలు, విప్లవాత్మక సంస్కరణలకు ఆయన పెద్దపీట వేస్తున్నారు. వీటన్నింటిని గమనించిన ఇంటర్నేషనల్ టూరిజం కాన్ క్లేవ్ అండ్ ట్రావెల్ అవార్డు(ఐటీసీటీఏ) సంస్థ.. ఈ సారి అవార్డుకు



ఆంధ్రప్రదేశ్ ని ఎంపిక చేసినట్టు ఐసీఎం గ్రూప్ ఎండీ, ఛైర్మన్ అజయ్ గుప్తా, ఐటీసీటీఏ జ్యూరీ సభ్యులు తెలిపారు. కాగా.. ఈ అవార్డుతో రాష్ట్ర పర్యాటకం మరింత పుంజుకునేందుకు.. విదేశీ పర్యాటకలు కూడా రాష్ట్రానికి మరింత పెరిగేందుకు అవకాశం ఉందని ఆమ్రపాలి కాట పేర్కొన్నారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్, విజయవాడ, ఎండీ డాక్టర్ రమణ ప్రసాద్ పర్యాటక సంచాలకులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, తిరుపతి హబ్ వారు ఢిల్లీ లోని %ఉలి ఖజూష్త్రఈ।జూశ్రీ కళిశిలిజి% నందు 26 జూలై 2025, శనివారం న ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఆర్థికంగా బలమైనవారు అట్టడుగున ఉన్న కుటుంబాలను ఆదుకోవాలి




**చిత్తూరు,పెన్ పవర్, జులై 28**

ఆర్థికంగా బలమైనవారు అట్టడుగున ఉన్న కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు.పి 4 పథకం ద్వారా సమాజంలో ఆర్థికంగా బలంగా ఉన్న వారు స్వచ్ఛందంగా అట్టడుగునున్న కుటుంబాలు,వ్యక్తులు, గ్రామాల అభివృద్ధిలో తోడ్పడే అవకాశాన్ని కల్పిస్తోందని తెలిపారు.సోమవారం సాయంత్రం జిల్లా సచివాలయంలో పి-4 కార్యక్రమానికి సంబంధించి స్థానిక సచివాలయంలో పీ4 పథకం లక్ష్యం సమాజంలో ఎవరైతే బాగా ఆర్థికంగా బలంగా ఎదిగారో,వారు అట్టడుగున ఉన్న బడుగు వర్గాలకు సహాయం అందిస్తే అసమానతలు తొలగుతాయని, సమాజంలో సమానత్వం నెలకొంటుందన్నారు. ప్రతి ఒక్కరూ వెల్తీ,హెల్దీ, హ్యాపీ చిత్తూరు పౌరులుగా జీవించగలుగుతారు.ఈ ఉద్దేశంతో ప్రభుత్వం ఒక సర్వే నిర్వహించి ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాల్సిన కుటుంబాలను బంగారు కుటుంబాలుగా గుర్తించి సహాయం చేయాలన్నారు.సామర్థ్యం ఉన్నవారిని మార్గదర్శకులుగా గుర్తించి నమోదు చేసి, ఈ పథకం పూర్తిగా వాలంటరీ,అంటే స్వచ్ఛందమే,ఎవరూ ఎవరినీ బలవంతంగా ఇందులో చేర్చడం లేదని తెలిపారు.మార్గదర్శకులు కూడా వారిని దత్తత తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వారిని స్వచ్ఛందంగా ఈ పథకంలో భాగం కావాలని తెలిపారు. అలాగే పీ4 పథకంలో పాల్గొంటున్న అన్ని ప్రభుత్వాధికారులు కూడా దీన్ని వాలంటరీ ప్రోగ్రామ్‌గా మాత్రమే చూడాలని ఎటువంటి బలవంతం లేకుండా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, సిపిఓ డిఈఓ,ఎంపీడీవోలు తాసిల్దారులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక నంద్యాల -జిల్లా కలెక్టర్








**నంద్యాల పెన్ పవర్ జులై 29**

నంద్యాల కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారు జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఎస్డిసిలు, డిఆర్డిఎ పీడి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,పెన్ పవర్, జులై 28:**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినుతల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లాకలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను 289 కలెక్టర్ సుమిత్ కుమార్ స్వీకరించారు. జిల్లాకలెక్టర్ తో పాటు



జిల్లాజాయింటు కలెక్టరు జి.విద్యాధరి,ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్,ఆర్డీవో శ్రీనివాసులు,డిప్యూటీ కలెక్టర్ అనుపమ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితుల్లో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అర్జీదారు సంతృప్తి చెందేలా వేగంగా పరిష్కరించినప్పుడే అధికారులపై విశ్వాసం కలుగుతుందన్నారు.

**ఇందులో శాఖల వారీగా అర్జీలవివరాలు :** రెవిన్యూ శాఖకు సంబంధించి 251, పోలీస్ శాఖ 2, పంచాయతీరాజ్ 1, వయో వృద్ధుల సంక్షేమ శాఖ 1,పౌరసరఫరాల శాఖ 2,జిల్లా కారాగారము శాఖ 1, డిఆర్ డి ఏ 31,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల.సమస్యలను జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్,ట్రైనీ కలెక్టర్,డి ఆర్ ఓ,ఆర్డిఓ,డిప్యూటీ కలెక్టర్ అనుపమకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు.. ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమం..



**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 28**

సుపరిపాలన తొలి అడుగు ద్వారా గ్రామస్థాయిలోని సమస్యలను తెలుసుకొనుటకు సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని రూపొందించారని ఎమ్మెల్యే విజయశ్రీ తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన గ్రామాల అభివృద్ధిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన నుంచి సంక్షేమ,అభివృద్ధి వైపు సీఎం చంద్రబాబు నాయుడు నడిపించుటకు కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. ఆగస్టు 2,3 తేదీలలో రైతులకు అన్నదాత సుఖీభవ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు అదేవిధంగా ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నికల ఎప్పుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను దాదాపు అన్ని నెరవేస్తూ సీఎం చంద్రబాబు



నాయుడు మాటలు పెట్టుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నిరుద్యోగ యువతను ఉద్యోగ ఉపాధి కల్పనకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యం కూడిన ట్రైనింగ్ రాష్ట్రప్రభుత్వం అందిస్తుందని ఆమె వివరించారు. పిల్లలు చదువు ఆగిపోకుండా బడికి వెళ్తున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ద్వారా 15000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని లబ్ధిదారుల వివరించారు. తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలంలోని సీఎన్ పేట, చెంబేడు,ఆర్లపాడు, పునబాక పంచాయతీలలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, టిడిపి సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, దామెర ప్రసాద్ నాయుడు, కందమూడి శివకుమార్, కె.వి నాయుడు,ఆరూరు సుబ్రహ్మణ్యం,పుట్టా భాను ప్రకాష్,చింతామణి రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు విజయకుమార్, పాలచూరు నరేంద్ర, తాళ్ల రెడ్డి యుగంధర్, శ్రీనివాస్, హరి నాయుడు, బెన్నీ, లోకేష్ నాయుడు, పోలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నలి వాసు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోవిలంపాడు పల్లెనిద్ర కార్యక్రమంలో సిఐ భీమా నాయక్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 28**

మండలంలోని కోవిలంపాడు గ్రామంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి గ్రామస్తులతో మమేకమై పలు విషయాలను చర్చించారు ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించా రాత్రులు ఇంటి తాళాలు వేసేటప్పుడు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు ఆరుబయట నిద్రించకూడదని తద్వారా దొంగతనాలను నివారించవచ్చని వివరించారు అలాగే శుభకార్యాల్లో పాల్గొనేటప్పుడు బంగారు ఆభరణాలు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు సైబర్ నేరాల విషయంలో కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు గ్రామంలో నేరాల నివారణ, మహిళల భద్రత పై అవగాహన కల్పించారు ప్రజలందరూ శాంతి భద్రతల కోసం ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని, అదేవిధంగా గ్రామాలలో గంజాయి అమ్ముతున్న సేవించేవారు ఎవరైనా ఉంటే పోలీసులు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు అనుమానస్పదంగా కనిపించే వ్యక్తులపై వెంటనే



సమాచారం అందించాలని ప్రజలను కోరారు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు చిన్న చిన్న విషయాలకు ఆవేశాలకు లోను కాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ రజ్జాబ్ బాషా, ఆమడసాని కేశవరెడ్డి, దొనపాటి మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 96 ఫిర్యాదులు

### - వెంటనే స్పందనకు ఎస్పీ ఆదేశం









**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 28**

పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్ పాల్గొని, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 96 ఫిర్యాదులు అందగా, అవి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు, మోసం తదితర అంశాలకు సంబంధించినవిగా ఉన్నట్లు తెలియజేశారు. ప్రతి ఫిర్యాదుపై పూర్తి శ్రద్ధతో స్పందించాలని, తక్షణ చర్యలు తీసుకొని నిర్ణీత గడువులో పరిష్కరించాల్సిందిగా పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమనికి వచ్చిన ప్రజలకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు చర్యలు

### - జిల్లా ఇంచార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ





**మచిలీపట్నం (పెన్ పవర్ ) జూలై 28:**

మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం అమలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అధ్యక్షతన ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎం ఎం ఎస్ వై) పథక జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మత్స్య, వ్యవసాయ, నీటిపారుదల, డి ఆర్ డి ఏ, గిరిజన, ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులతో పీఎం ఎం ఎస్ వై పథక పురోగతిపై సమీక్షించారు. సమావేశంలో పీఎం ఎం ఎస్ వై పథకంలోని వివిధ పథకాలకు సంబంధించిన 83 మంది లబ్ధిదారుల దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. దీనితో పాటు సముద్ర తాబేళ్ల సంరక్షణకు సంబంధించిన 62 మెకనైజ్డ్ పడవలకు సంబంధించి 13 టర్టిల్ ఎక్స్ క్లూడర్ డివైస్ దరఖాస్తులను కమిటీ ఆమోదించింది. ఈ సమావేశంలో మత్స్య శాఖ అధికారి నాగరాజ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, మార్క్ఫెడ్ డిఎం మురళీ కిషోర్, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడి మణిదర్ తదితరులు పాల్గొన్నారు.